# మాతృభాషా దినోత్సవ వేడుకలు

30/08/2016

ఆగష్టు 30వ తేదీన [illegible]

డిగ్రీ కళాశాల, అవనిగడ్డ, తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించబడింది.

డా॥ కె.వి. శాంతకుమారి
తెలుగు విభాగం

## దివిసీమలో ఘనంగా మాతృభాషా దినోత్సవం

30/08



ఆకట్టుకున్న శ్రీచైతన్య విద్యార్థినుల వేషధారణ

అవనిగడ్డ : మాతృభాషా దినోత్సవాన్ని దివిసీమలో సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో చిన్నారులు తెలుగుతల్లి, భరతమాత వేషధారణలో ఆకట్టుకున్నారు. తొలుత గిడుగు రామ్మూర్తినాయుడు చిత్రపటానికి ప్రిన్సిపల్ ఫణికమలాకర్ పూలమాల వేసినివాళులర్పించారు. స్థానిక డిగ్రీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంవీకేఆర్ డీఎడ్ కళాశాల ప్రిన్సిపల్ గుడిసేవ విష్ణుప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ ఎస్ జగన్మోహన రావు ప్రతి ఒక్కరూ మాతృభాషలోనే మాట్లాడాలని సూచించారు.

**కోడూరులో**

**కోడూరు** : ప్రపంచంలో ఎన్ని భాషలున్నా కన్నతల్లి వంటి తెలుగు భాషకు ఏది సాటిరాదని కోడూరు జెడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కోట సంపత్‌కుమార్ అన్నారు. తెలుగు భాషా దినోత్సవాన్ని సోమవారం స్థానిక పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ప్రతి వ్యక్తి మాతృభాష తెలుగును మరువరాదని, ఇంగ్లిష్‌కు ధీటుగా తెలుగును పాఠశాలల్లో బోధించాలని సంపత్‌కుమార్ అన్నారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి, ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. హెచ్‌ఎం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

1. D. Naveen — II B.Sc (M.P.C)
2. K. Sivasankar Rao — I BSc (M.P.C)
3. Ch. Prasanth — I BSC (com)
4. B. Nagababu — I BSC (Com)
5. D. Mani Chand — I BSc (Com)

# మాతృభాషా [తెలుగుభాషా] దినోత్సవ వేడుకలు

ఆగష్టు 30వ తేదీన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అవనిగడ్డ, తెలుగు శాఖ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించబడినది. ఈ సభకు ముఖ్య అతిథిగా స్థానిక బి.ఎడ్. కళాశాల ప్రిన్సిపాల్ డా. గుడిసేవ విష్ణుప్రసాద్ గారు విచ్చేసి, విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. దీనిలో కళాశాల తెలుగు అధ్యాపకురాలు డా. కె.వి. శాంతకుమారి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. జగన్మోహనరావు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

డా. కె.వి. శాంతకుమారి
తెలుగు విభాగం

30/08/16

## తెలుగు భాష దినోత్సవం

**ప్రజాశక్తి - అవనిగడ్డ:** తెలుగుభాష గొప్పదనాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, శ్రీమండలి వెంకటకృష్ణారావు బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ గుడిసేవ విష్ణుప్రసాద్ తెలిపారు. డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భాష మరణిస్తే జాతి మరణిస్తుందని, భాష మనుగడే జాతి మనుగడ అన్నారు. తెలుగు కనుమరుగు కాకుండా కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని, పరభాషవ్యామోహంలో పడి తెలుగును నిర్లక్ష్యం చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు పరాయిభాషలో విద్యనభ్యసించటాన్ని ఒక గొప్పదనంగా భావిస్తున్నారని, కానీ మన మాతృభాషలోని మాధుర్యాన్ని గుర్తించలేకపోతున్నారన్నారు. భాషను సంరక్షించుకుంటేనే భవిష్యత్‌లో తెలుగుజాతి మనుగడ సాధిస్తుందని, ప్రపంచంలోనే తెలుగుభాష గొప్పదనాన్ని ఎందరో మహనీయులు చాటి చెప్పారని అటువంటి భాషను కాపాడుకోవల్సిన బాధ్యత నేటి అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు అధ్యాపకురాలు కె.శాంతకుమారి, వైస్‌ప్రిన్సిపాల్ ఎస్.జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

**మండవల్లి:** కన్నతల్లిలాంటి తెలుగు భాషపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్ పేర్కొన్నారు. తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమ...



సంప్రదాయ దుస్తుల్లో విశ్వ భారతి విద్యార్థులు

విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ఉయ్యూరు:** ఉయ్యూరు పబ్లిక్ పాఠశాలలో మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. డాక్టర్ చిన్మయ, పాఠశాల డైరెక్టర్ బాబు మాట్లాడుతూ ఇంగ్లీషు మీడియం చదివినప్పటికీ విద్యార్థులందరూ తెలుగుభాషను మరువకూడదని, తెలుగుభాషను గౌరవించాలని, తెలుగుభాష మన మాతృభాష అని తెలియజేశారు. కన్నతల్లిని మరచిపోతే ఎంత అపరాధమో తెలుగుభాషను మరచిపోవడం కూడా అంతేనని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

**విశ్వభారతి పాఠశాలలో....**

స్థానిక విశ్వభారతి విద్యా సంస్థలో సోమవారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు...